తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్

శనివారం

30, మే, 2026

## ధాన్యాన్ని తాలు తరుగు తడిసిందని సాకుతో రైతులను వేధిస్తే తాటతీస్తా : మంత్రి జూపల్లి కృష్ణారావు

**- అభయ హస్త ప్రభుత్వం రైతులు భయం వదలండి : మంత్రి జూపల్లి కృష్ణారావు**

**- ప్రతిపక్ష పార్టీలు రైతులను అనవసరమైన ఆందోళనకు గురిచేస్తుంది**





**వీపనగండ్ల, మే 30 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో అకాల వాతావరణ పరిస్థితులలో మార్పులో భాగంగా వర్షాలు కురవడంతో రైతులు పండించిన ధాన్యం తడిసిపోవడంతో రైతులకు భరోసా ఇవ్వడానికి తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు తడిసిన ధాన్యాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్త ప్రభుత్వమని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం భరోసా ఇచ్చారు. తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు అధిక లారీలు కేటాయించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు పంపించాలని అధికారులను ఆదేశంచారు. తడిసిపోయిన ధాన్యం అని కొనుగోలు కేంద్రాలలో ఎవరైనా అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిపక్ష పార్టీ మాయలో పడి రైతులు అనవసరంగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు రైతులను భయాందోళనకు గురి చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. కష్టకాలంలో రైతులకు అండగా ఉండాల్సిన ప్రతిపక్ష పార్టీలు రైతులకు ధైర్యం చెప్పకుండా ఆందోళనకు గురి చేస్తున్నారని విమర్శించారు. రైస్ మిల్లుల యజమానులు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా మిల్లులకు వచ్చిన వెంటనే అన్లోడ్ చేసుకోవాలని అన్నారు. పాలు తరుగు తడిసిన ధాన్యమని రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని, దేశంలో ఎక్కడ లేని విధంగా ఎక్కువ ధాన్యాన్ని కొనుగోలు చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్,జిల్లా పర్యటక శాఖ అధికారి కల్వరాల నరసింహ, వివిధ గ్రామాల సర్పంచ్ లు,ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్ సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి,ఉప సర్పంచ్ బాల పీరు, ముదిగొండ గోపి, కావలి మహేష్, గోదల బీరయ్య,వెంకట్ రెడ్డి,బాల పీరు,పెబ్బేటి మహేష్, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే**



**పాపన్నపేట, మే29 (జనంసాక్షి):** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. శుక్రవారం పాపన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 104 కల్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. తహశీల్దార్ సతీష్ కుమార్,ఎంపీడీవో విష్ణువర్ధన్,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్, సర్పంచులు పావని గౌడ్, శ్రీధర్, శ్రీనివాస్, ఏసు, అంజయ్య, నాగరాజు, ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, నాయకులు ప్రభాకర్ రెడ్డి,భరత్ గౌడ్,భూమన్న, దుర్గయ్య,నాని,కిష్టయ్య,శివయ్య,చోటు,ప్రవీణ్ గౌడ్,ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.

## లబ్ధిదారులపై దురుసుగా ప్రవర్తించిన పోస్ట్ మాస్టర్

**- లబ్ధిదారుల ఆందోళన**



**కొల్చారం, మే29 (జనంసాక్షి):** కొల్చారం మండల కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ వద్ద ఆసరా పెన్షన్ లబ్ధిదారుల పై పోస్ట్ మాస్టర్ దురుసుగా ప్రవర్తించడం వల్ల లబ్ధిదారులు ఆందోళన చేశారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరెంట్ రాజా గౌడ్ కలుగజేసుకొని లబ్ధిదారుల పట్ల దురుసుగా ప్రవర్తించడం సముచితం కాదని పోస్టుమాస్టర్ను మందలించారు. లబ్ధిదారులకు అసౌకర్యం కలగకుండా సమయానికి అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలని సూచించారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**గద్వాల నడిగడ్డ, మే29 (జనంసాక్షి);** జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, అధికారులకు సూచనలు చేశారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...**



రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించే వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు .ముఖ్య అతిథిలు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆహ్వానితులందరికీ ఆహ్వానాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు పకడ్బందీగా కల్పించాలన్నారు. పతాకావిష్కరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ముందస్తుగా మాక్ డ్రిల్ నిర్వహించడంతో పాటు పోలీసు గౌరవ వందనం ఏర్పాటు చేయాలని, బందోబస్తు కల్పించాలని పోలీసు అధికారులకు సూచించారు. వేడుకల ప్రాంగణంలో తాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేడుకల్లో ప్రతిబింబించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖల స్టాల్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రదర్శన స్టాల్లను ఆకర్షణీయంగా, వినూత్నంగా ఏర్పాటు చేసిన ఉత్తమ శాఖలకు అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలులో విశేష కృషి చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, అధికారులను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామ స్థాయిలో కూడా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలంకరణతో సుందరంగా అలంకరించి పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాకేంద్రంలోని స్మృతి వనం, పాత బస్టాండ్ వద్ద గల తెలంగాణ పోరాట యోధుల విగ్రహాల వద్ద, సభాస్థలి వేదికలను పూలతో అందంగా అలంకరించాలన్నారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు నర్సింగ రావు,మధు మోహన్, ఆర్డీఓ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏఓ భూపాల్ రెడ్డి, తహసిల్దార్ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యా పరిరక్షణకై కదం తొక్కుదాం

**- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్**

**- టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు**




**సంగారెడ్డి టౌన్, మే29 (జనంసాక్షి):** నిత్య రగ పరిరక్షణకై కదం తొక్కులని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ అన్నారు టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టిపిటిఎఫ్ కార్యాలయంలో టిపిటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వ రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్ కుమార్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా రంగానికి 18% బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోమశేఖర్, అనుముల రాంచందర్ లు మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన శాస్త్రీయ విద్యా విధానం మరియు కామన్ స్కూల్ విధానం సాధించే వరకు టీపీటీఫ్ తన పోరాటాన్ని ఆపబోదని స్పష్టం చేశారు. 317 జీవో బాధితులకు న్యాయం జరిగే వరకు, సీపీఎస్ రద్దు అయ్యే వరకు ఉపాధ్యాయుల ఆర్థిక, సాంఘిక భద్రత కల్పించే వరకు మరిన్ని క్షేత్రస్థాయి ఉద్యమాలకు సిద్ధం కావాలని ఉపాధ్యాయ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తున్న పరిస్థితులలో ఫెడరేషన్ ఉపాధ్యాయుల బాధ్యత మరింత పెరిగిందని, పాఠశాలలో మరింత నిబద్ధతతో సమాజం కోసం పునరంకితమై పనిచేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం.సోమ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర కౌన్సిలర్లు సంజీవయ్య, భూమి శ్రీనివాస్, కంరోద్దీన్, జిల్లా ఉపాధ్యక్షురాలు మర్రి ప్రశాంతి, విజయ్ భాస్కర్, జిల్లా కార్యదర్శులు జగన్నాథం, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

## రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠినచర్యలు

**ఉర్కొండ మే 29, (జనంసాక్షి) ;** రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఉర్కొండ ఎస్సై రమాదేవి వ్యవసాయ అధికారి దీప్తి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు ఆగ్రోసెంటర్లలో నకిలీ విత్తనాల నియంత్రణపై తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ నకిలీ విత్తనాలు విక్రయిస్తే డీలర్లతో పాటు తయారీ కంపెనీలపై చర్యలుంటా యన్నారు. డీలర్లు షాపులకు సంబంధించిన లైసెన్సును క లిగి ఉండాలన్నారు. ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే చర్యలుంటాయన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి స్టాక్ రిపోర్టును మండల వ్యవసాయాధికారి కార్యాలయానికి పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన పాలిటెక్నిక్ ప్రవేశాల కౌన్సిలింగ్

**నంగునూరు, మే 29 (జనంసాక్షి):** పాలీసెట్ - 2026 ప్రవేశాల కౌన్సెలింగ్ శనివారం ప్రారంభమైంది. రాజగోపాల పేటలోని సిద్ధిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ లో పాలిసెట్ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం అయ్యింది. ఎస్సెస్సీ, పాలీసెట్-2026లో ఉత్తీర్ణులై ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థుల ధ్రువ పత్రాలను పరిశీలించి లాగిన్ ఐడీ కేటాయించారు. పాలీసెట్ - 2026ను ఈ నెల 13వ తేదిన నిర్వహించారు. ఈ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులు అయిన వారికి ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం కోసం శనివారం ప్రారంభం అయిన కౌన్సిలింగ్ జూన్ 1 వ తేదీ వరకు జరుగుతుందని రాజగోపాల పేట పాలిటెక్నిక్ ప్రధానాచార్యుడు, పాలిసెట్ కౌన్సిలింగ్ సమన్వయకర్త అలుగోజు గోవర్ధన్ తెలిపారు. స్లాట్ విధానంలో నిర్వహించే ఈ కౌన్సెలింగ్‌లో విద్యార్థులకు సంబంధించిన వివిధ రకాల ధ్రువపత్రాల పరిశీలన చేస్తారని తెలిపారు. అనంతరం వెబ్ ఆప్షన్స్ కు సంబంధించిన సూచనలు ఇస్తారని తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శనివారం నిర్వహించిన ధ్రువపత్రాల పరిశీలనలో



192 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. సిద్ధిపేట జిల్లాలో రాజగోపాలపేట పాలిటెక్నిక్ తో పాటు, చిన్నకోడూరు మండలంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్, హుస్నాబాద్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్, చేర్యాల లోని ప్రభుత్వ పాలిటెక్నిక్, గజ్వేల్ లోని ప్రభుత్వ ఆదర్శ పాలిటెక్నిక్ లలో హెల్ప్ లైన్ కేంద్రాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ ఆధ్వర్యంలో బి.అభినవ్ పర్యవేక్షణలో జరిగింది. వై.రాజు, వి.రామకృష్ణ, సయ్యద్ షహబాజ్, పాతూరి శ్రీనివాస రెడ్డి, రాజమౌళి, విజయకుమార్, శ్రీనివాస్, జ్యోతి, మధుబాబు, దీపిక, వేణుమాధవ్ తదితరులు విద్యార్థుల ధ్రువపత్రాలు పరిశీలించారు.

# జిల్లాలో 8 కొనుగోల కేంద్రాల నుండి మొక్కజొన్న కొనుగోలు

**- మార్క్‌ఫెడ్ మేనేజర్ చంద్రమౌళి**

**గద్వాల నడిగడ్డ, మే29 (జనంసాక్షి);** 2025-26 యాసంగి సీజన్‌కుగాను జిల్లాలో ఏర్పాటు చేసిన 8 కొనుగోలు కేంద్రాల ద్వారా 600 857.50 క్వింటాళ్ల మొక్కజొన్నను కొనుగోలు చేసినట్లు టీజీ మార్క్‌ఫెడ్ మేనేజర్ చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు.

మొక్కజొన్న యాసంగి కొనుగోలు కోసం జిల్లా వ్యాప్తంగా 8 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏప్రిల్ మొదటి వారం నుండి దాదాపు రెండు నెలల పాటు రైతులకు క్వింటాల్‌కు రూ. 2400/- గిట్టుబాటు ధర కల్పిస్తూ జిల్లా అధికారుల సహకారంతో కొనుగోలు ప్రక్రియను కొనసాగించామని పేర్కొన్నారు.

ఈ నెల 31వ తేదీ నాటికి కొనుగోలు ప్రక్రియను నిలిపివేయాలని ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు వచ్చినందున, మరి రెండు రోజుల్లో అన్ని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియను నిలిపివేయనున్నట్లు తెలిపారు.

ఇప్పటివరకు కొనుగోలు చేసిన మొత్తం మొక్కజొన్నలో 90 శాతం బ్యాగులను సమీప గోడౌన్లకు తరలించినట్లు తెలిపారు. మిగతా ప్రాంతాల్లో ఉన్న బ్యాగులను కూడా త్వరితగతిన గోడౌన్లలకు తరలించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**జడ్చర్ల, మే 29 (జనంసాక్షి):** జడ్చర్ల పట్టణ పరిధిలోని కావేరమ్మపేట శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి అభిషేక ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి శాస్త్రోక్తంగా విశేష అర్చనలు, అభిషేకాలు జరిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక ధర్మకర్త గోనెల నరేందర్ మహేశ్వరి దంపతులు, గోనెల జయ శ్రీవాత్సవ్, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి సైకిలింగ్ పోటీలు విజయవంతం చేయండి



**మఖ్తల్, మే29 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సైకిలింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు ఆదేశాల మేరకు జూన్ 3న ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాస్థాయి సైకిలింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 3న మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు 5 కిమీ. 19 సంవత్సరాలు పైబడిన మహిళలకు పురుషులకు 10 కి.మీ రోడ్ స్పీడ్ సైకిలింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి మెమొంటోస్, మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేస్తామని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొన్న బాలబాలికలను ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. క్రీడా నైపుణ్యతను ప్రదర్శించిన వారిని ఎంపికచేసి, రాష్ట్ర జాతీయస్థాయి సైక్లింగ్ క్రీడలకు పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో తాన్ సింగ్, పీఈటి దామోదర్ పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో అభివర్ష్ని తేజ ప్రతిభ



**హైదరాబాదు మే29, (జనంసాక్షి):** కీబోర్డ్‌పై స్వరాలు పలికించి గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో నలవాల అభివర్ష్ని తేజ ప్రతిభ చాటారు. ఐదు నెలల పాటు ఆన్లైన్ కీబోర్డ్ ప్లేయింగ్ క్లాసులో శిక్షణ పొందిది. పెబ్బేరు పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు విజయ్ రాణి దంపతులు చదువుతోపాటు వివిధ రంగాలలో రాణించాలని కోరారు. అదే ప్రోత్సాహంతోనే ఫిబ్రవరి 2న హైదరాబాదులోని జురాస్టియన్ క్లబ్ లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో సామూహిక కీ బోర్డు ప్లే కార్యక్రమం జరిగింది. సుమారు 22 దేశాల నుంచి 2000 మంది కీ బోర్డు వాయిద్య కారులు పాల్గొని గంటపాటు నిర్విరామంగా కీ బోర్డులో సరళ స్వరాలు ప్లే చేసి స్వరాగాలు పలికించడంతో 777 మంది ఎంపికయ్యారు. ఇందులో నలవాల అభివర్ష్ని తేజ చోటు దక్కించుకుంది. హైదరాబాద్ గచ్చిబౌలి విక్టరీ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టిన్ దండగి చేతుల మీదగా మెడల్స్ పొందారు. అభి వర్ష్ని తేజ ప్రస్తుతం స్థానిక మాస్టర్ మైండ్స్ ఒలంపియాడ్ హై స్కూల్లో 9వ తరగతి చదువుతుంది.

# ప్రభుత్వ బడిలో చేర్పించండి

**- పిల్లల శారీరక, మానసిక వికాసానికి పునాది - డబ్బులు అదా చేసుకోండి**
**- మగ్ధుంపూర్‌లో బడిబాట నిర్వహించిన ఉపాధ్యాయులు**



**నంగునూరు, మే 29, (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించి వారి శారీరక, మానసిక వికాసానికి పునాది వేసుకోవాలని మగ్దుంపూర్ సర్పంచి పాకాల శ్రీనివాస్ తల్లిదండ్రులకు పిలుపు ఇచ్చారు నంగునూరు మండలం మగ్ధుంపూర్ లో శుక్రవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాద రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు బడి బాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాకాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుందని చెప్పారు. పిల్లల భవిష్యత్తుకు ఉజ్వల పునాది ఏర్పడుతుందని తెలిపారు. జీవన నైపుణ్యాలను నేర్చుకోవడంతో పాటు, పిల్లల్లో మానసిక, శారీరక వికాసం పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అర్హులైన, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి అనుగుణంగా విద్యా బోధన చేస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివించడం వల్ల వేల రూపాయలు అదా అవుతాయన్నారు. యూనిఫాం, పుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా ఇవ్వడమే కాక అల్పాహారం, మధ్యాహ్న భోజనం, వాణి మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారు ప్రసాద రెడ్డి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్లూరి నర్సింలు, టి.విజయలక్ష్మి, లీల, కృష్ణవేణి పాల్గొన్నారు.

# పాలీసెట్ - 2026 ప్రవేశాల కౌన్సిలింగ్‌కు ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం

**- ధ్రువపత్రాల పరిశీలనకు 123 మంది విద్యార్థుల హాజరు**

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, మే29 (జనంసాక్షి):** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పాలీసెట్-2026 ప్రవేశాల కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(అటానమస్) లో ధ్రువపత్రాల పరిశీలన శుక్రవారం ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ మరియు కౌన్సిలింగ్ చీఫ్ వెరిఫికేషన్ ఆఫీసర్ డాక్టర్ పి. రాములు తెలిపారు. పాలీసెట్-2026లో అర్హత సాధించిన విద్యార్థులు ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా విద్యార్థులు ముందుగా స్లాట్‌బుక్ చేసుకొని ధ్రువపత్రాల పరిశీలనకు హాజరవుతున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా 10వ తరగతి ఉత్తీర్ణులై పాలీసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులలో మొత్తం 123 మంది విద్యార్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరైనట్లు తెలిపారు. విద్యార్థులు తమ విద్యా ధ్రువపత్రాలు, కుల ధ్రువపత్రాలు, ఆదాయ ధ్రువపత్రాలు తదితర అవసరమైన పత్రాలను సమర్పించి ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేసుకున్నట్లు పేర్కొన్నారు. కౌన్సిలింగ్ ప్రక్రియ జూన్ 1వ తేదీ



సాయంత్రం 6గం.ల వరకు కొనసాగనున్నందున స్లాట్‌బుక్ చేసుకున్న విద్యార్థులు నిర్ణీత తేదీలలో హాజరై తమ ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కళాశాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ ధ్రువపత్రాల పరిశీలనలో ఫైనల్ వెరిఫికేషన్ ఆఫీసర్ శివ దొడ్ల, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆఫీసర్లు డా.నాగరాజు, కవిత, రిజిస్ట్రేషన్ ఆఫీసర్ మనోజ్ కుమార్, సపోర్టింగ్ స్టాఫ్ అక్బర్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**టేక్మాల్ మే 29 (జనంసాక్షి):** టేక్మాల్ రైతు సేవ కేంద్రం, రైతు ఆగ్రోస్ కేంద్రాలను వ్యవసాయాధికారి రాంప్రసాద్, తహసిల్దార్ తులసీరామ్, ఎస్సై అరవింద్ కుమార్ ఫర్టిలైజర్లను తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విత్తనాలను విక్రయించాలని అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఫర్టిలైజర్లలో పలు రికార్డులను తనిఖీ చేసి సూచనలు అందించారు. కచ్చితంగా నిర్వాహకులు స్టాక్ బోర్డును తూచా తప్పక పెట్టాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే షాప్ సీజ్ చేస్తామని హెచ్చరించారు. నిబంధనల మేరకు షాపు నిర్వాహణ పత్రాలు



సరిగ్గా ఉండాలని సూచించారు. యూరియా ఆన్లైన్ ఓపెన్ అయిన తర్వాత నిబంధనలకు లోబడి పంపిణీ చేయాలన్నారు.

## లారీల కొరత లేకుండా ధాన్యాన్ని తరలించాలి



**తూప్రాన్, మే29 (జనంసాక్షి):** లారీల కొరత లేకుండా వెంట వెంటనే ధాన్యం తరలించాలని మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తెలిపారు. మండలం లోని నర్సంపల్లి, ఇస్లాంపూర్ వరి కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత ఏర్పడి కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు చేరక రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తూప్రాన్ హైవే మీదుగా వెళుతున్న ఆయన లారీలను హైదరగూడ బై పాస్ వద్ద ఆపి ధాన్యం రవాణాకు సహకరించాలని వారి యజమానులతో మాట్లాడారు. స్వయంగా రంగంలోకి దిగి లారీలను కొనుగోలు కేంద్రాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మార్కెట్ కమిటీ చైర్మన్ కీర్తన విట్టల్ రెడ్డి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మనోహరాబాద్ మండలం దండుపల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఆకస్మికంగా తనిఖీ చేసి వేగవంతంగా ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులతో మాట్లా దారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఎస్ఐ గంగరాజు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాలపై మండల్ టాస్క్ ఫోర్స్ కమిటీ అకస్మిక తనిఖీ



**కొల్చారం, మే29, (జనంసాక్షి):** శుక్రవారం కూల్చారం మండలంలోని ఫర్టిలైజర్ దుకాణ దారుల షాపులను మండల్ టాస్క్ ఫోర్స్ కమిటీ తనిఖీ చేయడం జరిగింది. ఈ టాస్క్ ఫోర్స్ కమిటీ నందు తహసిల్దార్, సీఐ ఏడిఏ లు సభ్యులుగా ఉన్నారు. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను దుర్గ భవాని, మల్లికార్జున ఫర్టి లైజర్స్ షాపుల నందు విత్తనాలు ,ఎరువులు, పురుగుమందుల రిజిస్టర్స్ కమిటీ సభ్యులు తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంలో ఏడిఏ మాట్లాడుతూ రైతులకు మంచి నాణ్య మైన విత్తనాలను, పురుగుమందులను సకా లంలో అందించవలసిందిగా డీలర్స్‌కు సూచ నలు తెలిపారు. ఏఎస్ఐ మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అమ్మిన ఎడల చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రతి డీలరు రోజువారి క్రయవిక్రయాలను రిజిస్టర్లో పొందుపరచాలి. స్టాక్ బోర్డును కని పించే విధంగా ప్రదర్శించాలి, అధిక ధరలకు అమ్మిన యెడల చట్టపరమైన చర్యలు తీసు కోబడుననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ, కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## కళ్ళకు గంతలు కట్టుకొని ఐకెపి వివోఏల వినూత్న నిరసన



**పెద్ద శంకరంపేట, మే29 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేటలోని ఐకెపి కార్యాలయం ఎదుట తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సైతం మండల ఐకెపి వివోఏలు కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన చేపట్టారు.. ప్రభుత్వం వెంటనే తమకు కనీస వేతనాలు పెంచాలని. పదోన్నతులు కల్పించాలని. ఆహార భద్రత కార్డులు అందించాలని నాణ్యమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఐకెపి సంఘం అధ్యక్షురాలు కలాలి రాజేశ్వరి, బాధ్యులు స్వరూప. స్వప్న ఉమారాణి అనిత విజయ సంతోష్ శంకర్ గంగయ్య శ్రీశైలం ఆయాగ్రామాల ఐకెపి వివోఏలు పాల్గొన్నారు.

## సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ



**మొగుడంపల్లి, మే29 (జనంసాక్షి):** మండలంలోని రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం సీడీసీ చైర్మన్ ముబీన్,ఏవో నవీన్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాక్సూద్, గ్రామ సర్పంచ్ రాజు చేతుల మీదుగా ప్రారం భించారు. జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలను రైతులకు అంద జేశారు. రైతులు సబ్సిడీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని పచ్చి రొట్ట సాగును ప్రోత్సహించాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది, ముత్యాల్ రెడ్డి తదితరులు రైతులు పాల్గొన్నారు.

## నకిలీ అమ్మితే.. చర్యలే!

**- టాస్కోఫోర్స్ తనిఖీలు**



**నిజాంపేట, మే29 (జనంసాక్షి):** విత్తన దుకాణాదారులు నకిలీ విత్త నాలు అమ్మితే.. చట్ట ప్రకారం చర్యలు తప్పవని తహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తహసిల్దార్ శ్రీనివాస్, టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో.. విత్తన దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. నిజాంపేట మండలంలో నీ ఆగ్రోస్, హనుమాన్, తిరుమల విత్తన దుకాణాలను క్షుణ్ణంగా పరిశీ లించారు. సందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, పురుగుల మందులు సకాలంలో అందించాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్రయవిక్రయ రిజిస్టర్లు పొందుపరచాలని, స్టాక్ బోర్డు లు కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు. ఎస్సై రాజేష్, మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి, సంబం ధిత అధికారులు ఉన్నారు.

## పిడుగుపాటుకు రెండు కోడే దూడలు మృతి



**మల్దకల్, మే29 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం, సద్దలోని పల్లి గ్రామానికి చెందిన బం ట్రోతు కుశలన్న అనే రైతుకు చెందిన రెండు కోడెదూడలు శుక్రవారం తెల్లవారుజామున పడిన వర్షానికి ఉరుముకు రెండు కోడె దూడలు మృతి చెందాయి. ఈ కోడెదూడలు విలువ దాదాపుగా 1,50000/- రూపాయలు గల కోడెదూడలు ఉరుముకు అకస్మాత్తుగా కోడెదూడలు మృతి చెందాయి. ఈ రైతుకు ప్రభుత్వ పరమైన నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని గ్రామ ప్రజలు,రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

## నూతన ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి భవనానికి శంకుస్థాపన

**- అరబిందో ఫార్మా సిఎస్ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో రూ.1.20 కోట్లతో పాఠశాల నిర్మాణం**

**- జూలై 4న మిడ్జిల్ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి : ఎమ్మెల్యే**

**-గ్రామీణ విద్యార్థులకు ఆధునిక విద్యా వసతులకల్పనకే ప్రభుత్వ ప్రాధాన్యం**

**- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి**





**ఉర్కొండ, మే29 (జనంసాక్షి);** ఊర్కొండ మండలంలోని గుడిగానిపల్లి గ్రామంలో అరబిందో ఫార్మా సిఎస్ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్మించనున్న నూతన ప్రాథమిక పాఠశాల భవనం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి అరబిందో ఫార్మా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ.1.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ పాఠశాల భవనం గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించ నుంది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా భివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ఆధు నిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తూ విద్యా ర్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. సామాజిక బాధ్యతలో భాగంగా కార్పొరేట్ సంస్థలు విద్యారంగానికి చేయూతనివ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. శిథిలావస్థ కు చేరుకున్న గుడిగానిపల్లి పాఠశాల భవ నాన్ని పునర్నిర్మించాలని స్థానిక ప్రజల అభ్య ర్థన మేరకు అరబిందో ఫార్మా సహకారంతో నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టా మని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థుల సురక్షిత మైన, సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించేలా అన్ని సదు పాయాలతో ఈ భవనం నిర్మించబడుతుందని చెప్పారు.

అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ ముచ్చర్లపల్లి నుండి జగబోయినపల్లి వరకు 12 కిలోమీటర్ల డబుల్ రోడ్డు మంజూరు అయిందని, అలాగే మాదారం నుండి గుడి గానిపల్లి మీదుగా మల్లాపూర్ వరకు మరో డబుల్ రోడ్డు మంజూరైనట్లు తెలిపారు. జూలై 4న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిడ్జిల్ మండల పర్యటనకు రానున్నారని, ఉమ్మడి మిడ్జిల్-ఊర్కొండ మండల పరిధిలోని ప్రతి గ్రామానికి రూ.50 లక్షల నుండి రూ.1 కోటి వరకు సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనుల కోసం నిధులు మంజూరు చేయ నున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అదే రోజు గుడిగానిపల్లి గ్రామ వాసి ధ్యాప గోపాల్ రెడ్డి విగ్రహాన్ని ముఖ్యమంత్రి చేతులమీదుగా ఆవి ష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో అరబిందో ఫార్మా కంపెనీ డీజీఎం జనా ర్ధన్ రెడ్డి, ఏటీఎం నరసింహారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయ కులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తు లు తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంకర్ నీళ్ళతో దాహార్తి తీరుస్తున్న సర్పంచ్



**రాజాపూర్, మే29 (జనంసాక్షి):** మండల పరిధిలోని నర్సింగ్ తాండా గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ నీటి సరఫరా రెండు రోజులుగా నిలిచి పోవడంతో, పంచాయతీ నీటి ట్యాంకర్‌తో తాండా వాసుల నీటి అవసరాలు తీర్చుటకు పంచాయతీ పాలకవర్గం కృషి చేస్తుంది. మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తుల కారణంగా నీటి సరఫరా బంద్ అయిన విషయం విదితమే. కానీ గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా మొదలైన తరువాత పంచాయతీ పరిధిలో అత్యవసరానికి కూడా బోర్లు లేకుండా పోయాయి. నర్సింగ్ తాండా సర్పంచ్ శ్రీనివాస్ నాయక్, ఉప సర్పంచ్ యాదగిరి, శ్రీను, యాదయ్య తదితరులు ట్యాంకర్ సహాయంతో తాండా వాసులకు నీరు పంపిణి రెండు రోజులుగా చేస్తున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నంగునూర్, మే29, (జనంసాక్షి):** నంగునూరు గ్రామానికి చెందిన దేవులపల్లి హరిబాబు వాళ్ళ కూతురు శిరీష అనారోగ్యంతో మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని మాజీ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ఆదేశానుసారం పిఏసిఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్ ,నంగునూరు గ్రామ సర్పంచ్ సానాదుల బాల పోచయ్య , వారి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు 5000 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కోల మహేందర్ గౌడ్, ఎండి రహీం భాష, శ్రీనివాస్ గౌడ్, మాదిగ కులం అధ్యక్షుడు దేవులపల్లి రాజేందర్, దేవులపల్లి కనకయ్య, ఐలయ్య,దేవులపల్లి కృష్ణ, నరేష్, బిక్షపతి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల బాధలో రైతులకు భరోసా - తడిసిన ధాన్యానికీ ఎంఎస్‌పి

## - రైతు కష్టానికి న్యాయం చేస్తాం - తడిసిన ధాన్యానికీ మద్దతు ధర - ప్రతి గింజ కొనుగోలే లక్ష్యం - రైతులకు కలెక్టర్ హామీ - రైతులకు నమ్మకం కలిగించేలా మీడియా సహకారం అవసరం - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, మే29 (జనంసాక్షి):** ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా రైతులు ఎదుర్కొన్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని, తడిసిన ప్రతి గింజను కూడా ప్రభుత్వ మద్దతు ధర (ఎంఎస్‌పి) ప్రకారమే కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ప్రకటించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వరి, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్‌తో కలిసి కలెక్టర్ మాట్లాడారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల ముఖ్యంగా కోత దశలో ఉన్న వరి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితిని ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా తీసుకుని ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 35 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసినట్లు, ఇంకా లక్ష మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాల్సి ఉందని వెల్లడించారు. ఇందుకోసం అవసరమైన కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇతర జిల్లాల్లో కొనుగోళ్లు 90 శాతం పూర్తయినప్పటికీ నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇంకా కోతలు పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందన్నారు. జిల్లాలో మొక్కజొన్న దిగుబడి గణనీయంగా పెరిగిందని, సాధారణంగా ఎకరానికి 25 టన్నులు రావాల్సి ఉండగా ఈసారి 50 నుంచి 60 టన్నుల వరకు దిగుబడి వచ్చినట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 1,75,000 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. భారీ దిగుబడి కారణంగా రవాణా, కూలీలు, నిల్వ సమస్యలు తలెత్తు తున్నాయని, ఇప్పటికే జిన్నింగ్ మిల్లుల్లో నిల్వలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైతే ఫంక్షన్ హాళ్లను కూడా తాత్కాలిక గోదాములుగా వినియోగిస్తామని స్పష్టం చేశారు. తడిసిన ధాన్యానికి నాణ్యత ప్రమాణాల్లో కొంత సడలింపుతో కొనుగోలు చేపడుతున్నామని, రైతులు నష్టపోకుండా వారికి న్యాయమైన ధర అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరగకుండా కఠిన పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి నమోదు చేసుకోవచ్చని సూచించారు. రసీదుల జారీ, తూకం, నిల్వ, రవాణా వంటి అన్ని దశల్లో పారదర్శక విధానాలు అమలు చేస్తామని చెప్పారు. మధ్యవర్తుల జోక్యాన్ని పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, నీడ, తాత్కాలిక వసతులు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నా మని వెల్లడించారు. మండల స్థాయి అధికారులు ప్రతి రోజు కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తూ నివేదికలు సేకరిస్తారని, రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా అందు బాటులో ఉంటుందని తెలిపారు. జిల్లాలో వరి, మొక్కజొన్న కొనుగోళ్లకు అవసరమైన గన్ని బ్యాగుల నిల్వ పూర్తిగా అందుబాటులో ఉందని, అవ సరానికి 20 శాతం అదనపు స్టాక్ కూడా సిద్ధంగా ఉంచినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. రైతుల ధాన్యం కొనుగోలుకు సంచుల కొరత లేదన్నారు.

రైతులకు సరైన సమాచారం చేరవేసి అవగాహన కల్పించడం లో మీడియా కీలక పాత్ర పోషించాలని, రైతుల్లో నమ్మకం పెంచేలా మీడియా సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ కోరారు.

# ఎరువుల విక్రయాలలో పారదర్శకత పాటించాలి

## - మండల వ్యవసాయ అధికారి ఎ.ప్రవీణ్ కుమార్

**మద్దూరు, మే29 (జనంసాక్షి):** మద్దూర్ మండలంలోని విత్తనాలు, ఎరువుల డీలర్లతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ఎ.ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో విత్తనాలు, ఎరువుల విక్రయాలలో పారదర్శకత పాటించాలని డీలర్లకు సూచించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులను మాత్రమే విక్రయించాలని, ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించరాదని హెచ్చరించారు.

విత్తనాలు, ఎరువుల నియంత్రణ చట్టాల ప్రకారం లైసెన్స్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎటువంటి అక్రమాలు, అధిక ధరలకు విక్రయాలు, నిల్వ దాచివేతలు లేదా నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలు గుర్తించిన పక్షంలో సంబంధిత డీలర్లపై కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులను మోసం చేసే వారిపై కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేసే చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రస్తుతం పంట అవశేషాల దహనం (స్టబుల్ బర్నింగ్) వల్ల పర్యావరణానికి, భూసారానికి, మానవ ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతోందని తెలిపారు. స్టబుల్ బర్నింగ్ కారణంగా నేలలో ఉండే సేంద్రియ పదార్థాలు, సూక్ష్మజీవులు నశించి భూమి సారవంతత తగ్గిపోతుందని వివరించారు. అలాగే గాలి కాలుష్యం పెరిగి ప్రజలకు శ్వాసకోశ సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఎరువులు, విత్తనాల దుకా



ణం వద్ద స్టబుల్ బర్నింగ్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించే ఫ్లెక్సీలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని డీలర్లకు సూచించారు. రైతులను పంట అవశేషాలను కాల్చకుండా ప్రత్యామ్నాయ పద్ధతులు అవలంబించేలా చైతన్యం కల్పించాలని కోరారు. రైతులకు మెరుగైనసేవలు అందించడంతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధికి డీలర్లు సహకరించాలని మండల వ్యవసాయ అధికారి ఎ.ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ఎస్ఐఆర్ పై సమీక్ష సమావేశం..

## - పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్

**పెద్ద శంకరంపేట, మే29 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో SIR (ప్రత్యేక సమగ్ర సవరణ 2026) మండలస్థాయి కార్యశాల కార్యక్రమంలో భాగంగా గురువారం పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెద్ద శంకరంపేట మండల పరిధిలోని బూత్ స్థాయి అధ్యక్షులతో త్వరలో తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న SIR పై బిజెపి బూత్ స్థాయి అధ్యక్షుల కు పలు సూచనలు సలహాలు చేశారు. బూత్ స్థాయిలో ఓటర్ల ప్రక్రియను సక్రమంగా ఉన్నాయా



లేవా అనే అంశాలపై సరిచూసుకోవాలన్నారు. పేట మండలం బిజెవైఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ. మండల బిజెపి నాయకులు. చందు పట్ల అనిల్, వెంకన్న నర్సింలు ధ్రువ కుమార్, భూషణం శంకర్రావు బండారి సాయిలు, సుకుమార్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ఐ రాజు బాధ్యతలు స్వీకరణ



**మక్తల్, మే29 (జనంసాక్షి):** మక్తల్ నూతన ఎస్సైగా పి.రాజు బాధ్యతలు స్వీకరించారు. దామరగిద్ద ఎస్సైగా బాధ్యతలు నిర్వహించి మక్తల్ ఎస్సైగా బదిలీ అయ్యారు. ఇంతకు ముందు మక్తల్ ఎస్సైగా విధులు నిర్వహించిన భాగ్యలక్ష్మి రెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై రాజు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌ని ఎస్పీ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలియజేసి, మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ స్నేహపూర్వక పోలీసింగ్ అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలైనా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తెలియజేయాలని సూచించారు. గ్రామాల్లో అక్రమ కార్యకలాపాలు, మత్తు పదార్థాల వినియోగం, పేకాట, గంజాయి రవాణా, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు. మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, యువత చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ తెలిపారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకన్నా మంత్రి వాకిటి



**నర్వ 29 మే (జనంసాక్షి):** నర్వ మండలంలోని లంకాల గ్రామంలో డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు లంకాల గ్రామం నుండి ఉంద్యాల వరకు 7 కిలోమీటర్ల,బిటి రోడ్డు 7కోట్లు రూపాయలతో రోడ్డు మంజూరి కావడం జరిగింది. ఇట్టి రోడ్డును పంచాయతీరాజ్ అధికారులు లంకాల నుండి ఉంద్యాల వరకు రోడ్డు కొలతలు సర్వే చేయడం జరిగింది. బీటి రోడ్డు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని రోడ్డు మంజూరి కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎలక్షన్స్‌లో ఇచ్చిన మాట ప్రకారం మంత్రి ఈ రోడ్డును మంజూరి చేయించారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, పంచాయతీ రాజ్ ఏఈ ప్రవీణ్ కుమార్ మండల ఉపాధ్యక్షులు శరణప్ప మండల కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి నరేష్,గ్రామ వార్డు మెంబర్లు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ యువకులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

# షార్ట్ సర్క్యూట్ విలువైన వస్తువులు దగ్ధం



**నిజాంపేట్, మే29 (జనంసాక్షి):** ఇంట్లో ఎవరు లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లోనే కిచెన్‌రూమ్‌లో గృహప్రకారణాలు దుస్తులు ఫ్రిడ్జ్ ఎయిర్ కూలర్ విలువైన వస్తువులు దగ్ధం ఈ సంఘటన బుధవారం మునుగేపల్లి గ్రామానికి చెందిన చిలపల్లి మొగులయ్య మనూర్ మండలం బోరంచ పోచమ్మ తల్లి దైవ దర్శనానికి వెళ్లి గురువారం అమ్మవారి మొక్కులు తీర్చుకొని రాత్రి అక్కడే నిద్రించి శుక్రవారం ఉదయం తిరిగి ఇంటికి వచ్చి ఇల్లు తలుపులు తెరిచి చూడగా కిచెన్‌రూమ్‌లో విలువైన వస్తువులు కాలి బూడిద అయ్యాయి స్థానిక గ్రామస్తులు ఇంటిని పరిశీలించగా అదే రోజు గాలివానకు వైర్లు ఒకదానికి ఒకటి అంటుకొని ప్రమాదం జరిగి ఉండొచ్చని సూచించారు. ఈ ఘటనపై లోతైన విచారణ జరిపి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

# విత్తన నాణ్యత తగ్గితే కఠిన చర్యలు

## - మండల వ్యవసాయ అధికారి దీపిక



**నర్సాపూర్, మే29 (జనంసాక్షి):** విత్తనాల నాణ్యత తగ్గితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారిని దీపిక అన్నారు. నర్సాపూర్ మండలం లోని విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారిణి దీపిక, తహశీల్దార్ శ్రీనివాస్ ఎస్.ఐ రంజిత్ కుమార్ టాస్క్ ఫోర్స్ టీమ్ గా సందర్శించి, తనిఖీ చేయడం జరిగింది. శుక్రవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తనాలు, వాటి నాణ్యత రికార్డులు పరిశీలించడం జరిగిందని అన్నారు. దుకాణాల యజమానులు కచ్చితంగా లైసెన్సు కలిగి ఉండాలని,నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని తెలియజేయడం జరిగింది.

డీలర్లు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ వారికి రిపోర్టులు అందజేయాలని, స్టాక్ రిజిస్టర్లు రోజువారీ అప్డేట్ చేయాలని సూచించారు. విక్రయాలలో డీలర్లు నిభందనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## విదేశీ నేతలకు 'మెలోడీ' స్వదేశీ ప్రజలకు 'ధరల' వేడి!





**వనపర్తి బ్యూరో, 29మే (జనంసాక్షి):** ఇటీవల లిభారత ప్రధాని నరేంద్ర మోడీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని కి 'మెలోడీ' చాక్లెట్‌లి ఇవ్వడం దేశవ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఆ అంశాన్ని ప్రజలకు గుర్తు చేస్తూ వనపర్తి ఎన్ఎస్‌యుఐ నాయకులు ఈ వినూత్న నిరసనకు శ్రీకారం చుట్టారు.

**ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు బి.శ్రీకాంత్ మాట్లాడుతూ...**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అంతర్జాతీయ వేదికలపై విదేశీ ప్రతినిధులకు తీపి చాక్లెట్లు పంచుతూ ఆనందిస్తోంది. కానీ, అదే సమయంలో దేశంలోని సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మాత్రం పెట్రోల్, డీజిల్ ధరల భారాన్ని మోపుతూ వారి జీవితాలను చేదుగా మారుస్తోంది. విదేశీ నేతలకు 'మెలోడీ' పంచే ప్రధాని గారికి, స్వదేశంలో సామాన్యుడి 'గోడు' ఎందుకు వినిపించడం లేదు?" అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించే వరకు ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఆపబోమని బి.శ్రీకాంత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎన్ఎస్‌యుఐ ముఖ్య నాయకులు, అనిల్ కుమార్, అబ్రార్, శివ కుమార్ , శరత్ ,రాకేష్ , నరేష్ , శివ , మధు , మన్యం రఘు శివాజీ , అమర్ , జునైద్ , శ్రీకాంత్ చారి , కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో వాహనదారులు పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.

## అక్రమ ఇసుక డంపింగ్ చేసిన ఆరుగురి పై బైండోవర్ చర్యలు

**- తహసీల్దార్ శ్రీకాంత్**



**బెజ్జంకి, మే29, (జనంసాక్షి):** మండలంలోని దాచారం గ్రామశివారులో అక్రమంగా ఇసుక డంప్ చేసిన ఘటనపై శుక్రవారం తహసీలాద్ర్ శ్రీకాంత్ కఠిన చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి మొత్తం 11 మందిని గుర్తించినట్లు తెలిపారు. వారిలో ప్రస్తుతం ఆరుగురిపై బైండోవర్ చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. మిగతా ఐదుగురిపై కూడా త్వరలోనే బైండోవర్ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఇసుక రవాణా,నిల్వలు చేస్తే కేసులు నమోదు చేయడంతో పాటు బైండోవర్ చర్యలు కొనసాగిస్తామని తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు. ప్రజలు కూడా చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం అందించి అధికారులకు సహకరించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తహసీల్దార్ శ్రీకాంత్ అన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన పేట మండల తాసిల్దార్, వ్యవసాయ అధికారులు



**పెద్ద శంకరంపేట, మే29 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేటలోని ఎరువుల దుకాణాలను పెద్ద శంకరంపేట తాసిల్దార్ ప్రభుదాస్. మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ. ఏఎస్ఐ చంద్రమోహన్‌లు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ప్రభుదాస్ జగదంబ ఫర్టిలైజర్స్ గ్రోమోర్ ఆయా దుకాణాలలో ఎరువులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్. లైసెన్సులను తనిఖీ చేశారు. రోజువారీగా స్టాక్ ను స్టాక్ బోర్డ్ పై నమోదు చేయాలని వారికి సూచించారు. మండలంలో ఎరువులు పక్కదారి పట్టకుండా సంబంధిత ఎరువుల దుకాణాలు యజమానులు చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫర్టిలైజర్ దుకాణదారులు ఎరువులను అందించాలని సూచించారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన బిజెపి నాయకులు



**తూప్రాన్, మే29 (జనంసాక్షి):** మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు చోరువతో 106500, (ఒక లక్ష ఆరు వేల ఐదు వందల రూపాయలు) ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బీజేపీ జిల్లా నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్ మండల పార్టీ అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్‌తో కలిసి చెక్కులను అందజేశారు. లింగారెడ్డిపేట్ గ్రామంలో కమ్మరి వికాస్ చారి. 57000/-, శివగోని నవీన్ గౌడ్ 24000/-, మన్నే మహేందర్. 18000/-, వర్గంటి బాలరాజ్. 7,500/- , బాధితులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు చాపల విజయ్ ముదిరాజ్,మన్నే ప్రశాంత్, వేణు గౌడ్, సతీష్, బన్నీ, కన్నయ్య, సంపత్ కుమార్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**వీపనగండ్ల, మే29 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామానికి చెందిన గోకారి మోహన్ అనే వ్యక్తి అనారోగ్య కారణంగా మెరుగైన చికిత్స కోసం కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడం జరిగిందని అన్నారు. బాధితుని ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని మంత్రి జూపల్లి కృష్ణారావుకు విషయం తెలుపగా స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుని విడుదల చేయించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి, వార్డు సభ్యులు సుమ, సుజాత, గట్టు నారాయణ, జగదీష్, అనిల్, గట్టు శంకర్, రమేష్, రామకృష్ణ, సురేష్ పాల్గొన్నారు.

## మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శీల హఠాన్మరణం

**- ప్రముఖుల దిగ్బ్రాంతి... సంతాపం**



**నారాయణపేట, మే29 (జనంసాక్షి):** నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శీల చంద్ర శేఖర్ రెడ్డి శుక్రవారం మధ్యా హ్నం హఠాన్మరణం చెందా రు.చిన్ననాటి నుంచి చంద్ర శేఖర్ రెడ్డి కరుడుగట్టిన ఆర్ ఎస్ ఎస్, బిజెపి కార్యకర్తగా ఉండి 2009 లో తెలంగాణ ఉద్యమ సమయంలో అప్పటి టిఆర్ఎస్‌లో చేరి మున్సిపల్ ఎన్నికల్లో 6వ వార్డు నుంచి కౌన్సిలర్ గా ఎన్నికయ్యారు.అప్పుడు కాంగ్రెస్, బిజెపిలకు సంపూర్ణ మెజారిటీ లేక పోవడంతో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. మృదు స్వభా వంతోప్రజా సమస్యలు తీర్చుకుంటూ అందరి మనసులు గెలుచుకున్నారు. అలాంటి శీల చంద్రశేఖర్ రెడ్డి హఠాన్మరణం చెందడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు, స్నేహామిత్రమండలి సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు.

## మండలంలో రెండు ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరు

**నిజాంపేట్, మే29 (జనంసాక్షి):** నిజాంపేట్ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎంపీపీఎస్‌తో పాటుగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల యుపిఎస్ రామ్‌రెడ్డి పెట్ పాఠశాలను ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా మంజూరు చేస్తూ విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారని నిజాంపేట్ మండల ఎంఈఓ రాములు తెలిపారు. నిజాంపేట మండల పరిధిలోని రెండు పాఠశాలకు ప్రీ ప్రైమరీగా ఎంపిక కావడం వల్ల స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం 3 నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం రాష్ట్రవ్యాప్తంగా 4,000 పైగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ (నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ) తరగతులను ప్రారంభించింది. ఆటపాటల ద్వారా సులువుగా నేర్చుకునే ఈ విధానంలో తెలుగు అక్షరాలు, పద్యాలు నేర్పించడానికి ప్రత్యేకమైన తరగతులు అందుబాటులో ఉంటాయి. చిన్న పిల్లల కోసం ప్రత్యేకంగా తయారుచేసిన విద్యా సంబంధిత ఆట వస్తువులు, రంగురంగుల గోడలు మరియు బొమ్మల ద్వారా తెలుగు అక్షరాలు సులభంగా నేర్పించబడతాయి.

## రైతుల రాస్తారోకో



**టేక్మాల్, మే29 (జనంసాక్షి):** రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి, ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేస్తోందని నిరసిస్తూ శుక్రవారం టేక్మాల్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు రాస్తారోకో చేపట్టారు. బోడ్మట్ పల్లి మెదక్ ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరించకపోగా, రైస్ మిల్లర్లు లోడ్ ట్రాక్టర్లను వెనక్కి పంపుతున్నారని మండిపడ్డారు.

# పొగాకు కంపెనీ యాజమాన్యంపై వెంటనే చర్య తీసుకోండి

**- రైతులను మోసం చేస్తున్న పొగాకు కంపెనీలపై చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన రైతులు**



**అయిజ, మే29 (జనంసాక్షి):** ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పోలీస్ స్టేషన్లో చిలుకలూరి పేట వెంకటసాయి పొగాకు కంపెనీ పైన ఫిర్యాదు చేశారు.జోగులాంబ జిల్లాలో పలు మండలాల రైతులు విషయం గత సెప్టెంబర్ నెలలో విజయవాడ చిలకలూరిపేటకు సంబంధించిన ఒక పెద్ద వ్యాపారి పొగాకు కంపెనీ ద్వారా అయిజ మరియు గట్టు కర్ణాటక ప్రాంతాల రైతులకు పొగాకు సంబంధించి ఒప్పందం జరిగినది ఏమిటంటే మీరు మా కంపెనీకి సంబంధించిన పొగాకు పండించినట్లయితే యూకంపెనీ కంటే రెండు వేల రూపాయలు కింటానికి ఎక్కువగా ఇస్తామని అబద్ధాలు చెప్పి నేరుగా రైతుల దగ్గరికి వచ్చి వారికి సంబంధించిన పొగాకు ఇచ్చి క్వింటానికి మా కంపెనీ 28 వేల రూపాయలు ఇస్తామని ఆరోజు చెప్పి ఈరోజు సరైన విధంగా పొగాకు లేదని 5000, 6000 ,19000 క్వింటా ధర మాత్రమే అని ఈరోజు రైతులకు చెప్పడం జరిగింది.ఆరోజు చెప్పినది వేరు,ఈరోజు చెప్తున్నది వేరు.గతంలో 28000 క్వింటానికి ఇస్తామని చెప్పి ఈరోజు సరుకు బాగాలేదని తక్కువ ధరకే తీసుకుంటామని అది కూడా 30% తీసుకొని పండించిన పంటలు డెబ్బై శాతం రిటర్న్ తీసుకువెళ్లండి అని రైతులకు తలతిక్కుడు సమాధానం చెబుతున్నటువంటి ఈ పొగాకు కంపెనీవారు 500 ఎకరాలలో ఈరోజు పొగాకు రైతులు పంట పండించడం జరిగినది. ఈరోజు తీరా చూస్తే ఈ విధంగా చెప్పడం చాలా బాధాకరం. వారికి ఎకరానికి 180000/-వేల రూపాయలు వచ్చే విధంగా ఆరోజు చెప్పి సగం కూడా వచ్చే పరిస్థితి లేదు ఇది ఎంతవరకు సమంజసమని, పొగాకు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ నాయకులు అయిజ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.గతంలో చెప్పిన విధంగానే రైతులకు ధర ఇవ్వాలి. మరియు కాట ఐన తర్వాత 4 రోజులలో అకౌంట్ లో డబ్బులు వేయాలని లేనిపక్షంలో మీ కంపెనీ ఎక్కడైతే ఉందో మీ కంపెనీ దగ్గరకు వచ్చి మాకు వచ్చే సొమ్మును కచ్చితంగా న్యాయపరంగా తీసుకుంటామని ఈరోజు రైతులు అయిజ పిఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఐజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ నాయకులు తూముకుంట అంజి, లక్ష్మన్న, పెద్ద శివలింగన్న, సోమేశు, కృష్ణ, మరియు పొగాకు రైతులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధం నేపథ్యంలో మహిళ హత్య కేసు ఛేదన

**- ఇద్దరు నిందితుల అరెస్ట్ : డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్ వెల్లడి**




**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,మే29(జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం ఖానాపూర్ గ్రామ పరిధిలో ఈ నెల 26న హత్యకు గురైన మహిళ కేసును పోలీసులు ఛేదించినట్లు నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం. బిజినపల్లి మండలం పాలెం గ్రామానికి చెందిన దుగ్యాని శ్రీశైలం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలు ఖానాపూర్ గ్రామానికి చెందిన మొగుతల్ల పార్వతమ్మ (46)గా గుర్తించారు. ఈ కేసులో ఖానాపూర్ గ్రామానికి చెందిన సంకీ రాములు (ఏ-1), ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన దోకూరి లక్ష్మి (ఏ-2)లను పోలీసులు అరెస్టు చేశారు. సంకీ రాములు మేస్త్రి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. 2012 సంవత్సరంలో అతనికి అదే గ్రామానికి చెందిన పార్వతమ్మతో అక్రమ సంబంధం ఏర్పడింది. తమ సంబంధానికి పార్వతమ్మ భర్త చంద్రయ్య అడ్డుగా ఉన్నాడనే కారణంతో 2016 సంవత్సరంలో ఇద్దరూ కలిసి చంద్రయ్యను హత్య చేసిన కేసులో నిందితులుగా జైలుకు వెళ్లినట్లు డీఎస్పీ తెలిపారు. అనంతరం బెయిల్‌పై విడుదలై మళ్లీ సహజీవనం కొనసాగించారు.కొంతకాలంగా రాములు మరియు పార్వతమ్మ మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. ఇదే సమయంలో భర్తకు దూరంగా ఉంటున్న ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన దోకూరి లక్ష్మితో రాములకు సన్నిహిత సంబంధం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న పార్వతమ్మ తరచూ రాములతో గొడవ పడుతూ, లక్ష్మితో కూడా వివాదాలకు దిగేది. అదేవిధంగా రాములు పేరుమీద ఉన్న భూమిలో సగం తన పేరుమీద రాయాలని ఒత్తిడి తెచ్చిందని తెలిపారు.దీంతో పార్వతమ్మను అడ్డు తొలగించుకోవాలని రాములు, లక్ష్మి కలిసి పథకం రచించినట్లు డీఎస్పీ వెల్లడించారు. పథకం ప్రకారం ఈ నెల 26వ తేదీ రాత్రి ఇద్దరూ కలిసి మద్యం సేవించారు. అనంతరం రాములు పార్వతమ్మను తన బైక్‌పై ఖానాపూర్ గ్రామ సమీపంలోని వ్యవసాయ భూమికి తీసుకెళ్లాడు. అక్కడ ఆమెకు అధిక మోతాదులో మద్యం తాగించాడు. ఈ నెల 25న అర్ధ రాత్రి సమయంలో పార్వతమ్మ నిద్రిస్తున్న సమయంలో రాములు పక్కనే ఉన్న కర్రతో తలపై బలంగా కొట్టి, అనంతరం కత్తితో గొంతు కోసి హత్య చేశాడని డీఎస్పీ తెలిపారు. హత్య అనంతరం రాములు ఫోన్ చేయడంతో లక్ష్మి ఘటన స్థలానికి చేరుకుందని, ఈ సమయంలో ఆమె మృతురాలి కాళ్లను పట్టుకుని సహకరించినట్లు విచారణలో తేలిందన్నారు. అనంతరం మృతురాలి వద్ద ఉన్న రెండు వెండి కడియాలు, కాళ్ల మెట్టెలు, చెవిలో ఉన్న బంగారు కమ్మలు, ఒప్పో మొబైల్ ఫోన్‌ను అపహరించారు. తరువాత ఇద్దరూ హౌసింగ్ బోర్డులోని అద్దె ఇంటికి వెళ్లి రక్తపు మరకలు అంటిన బట్టలు మార్చుకుని, అగ్గిపెట్టె తీసుకుని తిరిగి ఘటన స్థలానికి చేరుకున్నారు.మృతదేహాన్ని మొక్కజొన్న పొట్టు కుప్పలో వేసి నిప్పంటించి కాల్చివేసి నేర సాక్ష్యాలను నాశనం చేయడానికి ప్రయత్నించినట్లు డీఎస్పీ వెల్లడించారు. పొలం యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని తెలిపారు.కేసు దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలు, కాల్ డేటా, స్థానిక సమాచారాన్ని విశ్లేషించి నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారని చెప్పారు. నిందితుల వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి, బైక్, మృతురాలి ఆభరణాలు, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.కేసును సమర్థవంతంగా ఛేదించిన బిజినపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందిని డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్ అభినందించారు.

# కూలిన చెట్లను తొలగిస్తున్న పోలీసులు

**- ఎస్సై ఎం.రమేష్**



**తెలకపల్లి, మే29, (జనంసాక్షి):** మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో గురువారం అర్ధరాత్రి ఈదురు గాలులకు, అకాల వర్షానికి కూలిన చెట్లను శుక్రవారం స్థానిక ఎస్ ఐ ఎం.రమేష్ ఆదేశాల మేరకు ప్రధాన రహదారిపై పడిపోయిన చెట్లను స్థానిక పోలీస్ బ్లూ కాల్టు సిబ్బంది తొలగించారు. ప్రయాణికులకు, రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు కలగకుండా స్థానిక పోలీసులు వెంటనే స్పందించి చెట్లను తొలగించడం పై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రభాకర్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

**- దళారుల వద్ద అమ్మి మోసపోవద్దు**

**- రేగోడు పీఏసీఎస్ వద్ద జొన్నల కొలుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ రాజు యాదవ్**



**రేగోడ్ మే29 (జనంసాక్షి):** ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైతులు దాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయించాలని రేగోడ్ పీఏసీఎస్ చైర్మన్ రాజుయాదవ్ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రమైన రేగోడ్‌లోని పీఏసీఎస్ వద్ద చైర్మన్ రాజు యాదవ్ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం మార్క్ పెడ్ ద్వారా జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, మండలంలోని రైతులందరూ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని జొన్నల కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలని సూచించారు. జొన్నలకు ప్రభుత్వ మద్దతు ధర 3699/ కల్పించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



**నర్సాపూర్, మే29 (జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణంలోని 13వ వార్డులో సిసి రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీరాజు యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పనకు మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తో ప్రజలకు మెరుగైన పారిశుధ్య , రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు అభివృద్ధి పనులను స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమణి మురళి యాదవ్, కౌన్సిలర్ సరళ ఆంజనేయులు గౌడ్, సుధీర్ గౌడ్, నర్సమ్మ, లలిత బిక్షపతి, సునీత బాల్ రెడ్డి, షేక్ హుస్సేన్, శ్రీకాంత్, నిరంజన్ దాస్, దావుద్, ఇలియాస్ ఖాన్, నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

**- ధాన్యం కొనుగోలను పరిశీలించిన ఆవుల రాజిరెడ్డి**



**నర్సాపూర్ మే 29 (జనంసాక్షి):** కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి సేకరించిన ధాన్యానికి సరిపడ గోదాంలు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, పట్టణంలోని షుగర్ ఫ్యాక్టరీ, ఏఎంసీ గోదాములను శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చిన ధాన్యం వర్షాలకు తడవకుండా వెంటనే గోదాములలో నిల్వ చేసి, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. అందుబాటులో ఉన్న గోదాములను ధాన్యం కొనుగోళ్ల కోసం వినియోగించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ,డిఎమ్, ఎంఆర్ఓ, సిఐ, మున్సిపల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామానంద చటర్జీ 161 జయంతి వేడుకలు

**- ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**- బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి**




**కౌడిపల్లి, మే29 (జనంసాక్షి):** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లిలో భారతదేశ తొలి పాత్రికేయులు రామానంద చటర్జీ పేరుతో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్లో రామానంద చటర్జీ 161 వ జయంతిని ప్రెస్ క్లబ్ నిర్వాహకులు నాగరాజు చారి, ప్రెస్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, చటర్జీ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. భారతదేశ తొలి జర్నలిస్ట్ అయిన రామనందా చటర్జీ ఫాదర్ ఆఫ్ ఇండియన్ జర్నలిజం అని మనం పిలుచుకోవడం జరుగుతుందని అన్నారు. జర్నలిజానికి ఒక అర్థం రూపు కర్త,కర్మ,క్రియ అన్ని తానే అని అన్నారు. ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్ని స్వాతంత్రం వైపు నడిపించడంలో తన పాత్ర ఎంతగానో పోషించి జర్నలిజానికే శ్రీకారం చుట్టారని అన్నారు. అలాంటి మహనీయుడు చటర్జీ పేరుతో భారతదేశంలోనే తొలిసారిగా కౌడిపల్లి లో ప్రెస్ క్లబ్ ని ఏర్పాటుచేసి జయంతి వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నందుకు నాగరాజు చారిని అభినందించారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు రఘు వీరారెడ్డి మాట్లాడుతూ... రామనందా చటర్జీ ఒక స్వాతంత్ర సమరయోధుడు కాదు, జైలుకు పోనేలేదు, కానీ బ్రిటిష్ వారికి చటర్జీ అంటే వణుకు పుట్టేది, ఎందుకంటే ఆయన రాస్తున్న ఆర్టికల్స్ ప్రజలు ఎప్పటికప్పుడు చూస్తూ, చదువుతుంటే ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్యం చేస్తుంటే బ్రిటిష్ వారు సైతం భయపడే వారన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఇలాంటి వారు కూడా బెంగాల్ కు చెందిన వారే అన్నారు. వారిలో ఒకరైన చటర్జీ జయంతిని కూడా అధికారికంగా ప్రకటించి వారి జయంతి వర్ధంతి కార్యక్రమాలకు సెలవు దినం ప్రకటిస్తే బాగుంటుందని అన్నారు. అనంతరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాజీపేట రాజేందర్ మాట్లాడుతూ భారత దేశంలో ఎలాంటి టెక్నాలజీ లేని సమయంలో భారత దేశ స్వాతంత్రం కన్నా ముందు బ్రిటిష్ వారు పరిపాలన సాగిస్తున్న సమయంలో బ్రిటిష్ పాలనను ఎదిరించి బ్రిటిష్ వారికి దీటుగా భారత స్వాతంత్రం కోసం పోరాడుతున్న సమరయోధులకు రవీంద్రనాథ్ ఠాగూర్, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, జవహర్లాల్ నెహ్రూ, వంటి సమరయోధులకు సైతం ఆర్టికల్స్ రాస్తూ వారిని ఎప్పటికప్పుడు చైతన్య పరిచేవారు అన్నారు. అనంతరం ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొండోజు నరసింహ చారి, మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో పేద ప్రజలకు సేవలు అందిస్తున్న, నిరుపేద ఆడపడుచుల పెళ్లిళ్లకు పుస్తె మెట్టెలు, అందిస్తూ బీదవారికి ఆర్థిక సహాయం చేయడం, కుల సంఘాలకు దేవాలయాలకు తన వంతు ఆర్థిక సహాయం అందించడంలో ముందుంటున్నందుకు వారిని ప్రత్యేకంగా గుర్తించి వారికి ఉత్తమ సేవ పురస్కార అవార్డు అందిస్తున్నందుకు ప్రెస్ క్లబ్ నిర్వాహకులు నాగరాజు చారిని అభినందించారు. చటర్జీ పేరుతో ప్రెస్ క్లబ్ నిర్వహించి వారి జయంతి వర్ధంతి కార్యక్రమాలను గత మూడు సంవత్సరాలుగా ఘనంగా నిర్వహిస్తున్నందుకు ప్రెస్ క్లబ్ నిర్వాహకులు నాగరాజు చారిని, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, రఘువీరా రెడ్డి, ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మాజీ వైస్ ఎంపీపీ బొడ్ల నవీన్ గుప్తా, అల్మెపేట్ ఎల్లం, పోల నవీన్, రాజీవ్ రెడ్డి, శివానందరెడ్డి, రామ గౌడ్, కవిత అమర్ సింగ్, మాజీ కో ఆప్షన్ హైమద్, సందీప్ కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ జగన్, కృష్ణ పటేల్, ప్రమోద్, బిజెపి, కార్యకర్తలు అధికారులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై అవగాహన సదస్సు

**- మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని సునంద**

**గద్వాల నడిగడ్డ, మే29 (జనంసాక్షి);** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళా వారోత్స వాల సందర్భంగా బలమైన బాల్యానికి వెయ్యి మెట్లు బిడ్డ తొలి దశలో మెదడు అభివృద్ధి ప్రభావితం చేసే అంశాలు పోష్ చట్టం-2013, She-Box షి బ్యాంక్ పోర్టల్‌పై మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం దొడ్ల డైరీ ప్రైవేట్ లిమిటెడ్, పుల్లూరులో నిర్వహించినట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల జీవితంలో తొలి ఐదు సంవత్సరాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ దశలో పిల్లల మెదడు వేగంగా అభివృద్ధి చెందుతుందని, కుటుంబ వాతావరణం, తల్లిదండ్రుల ప్రేమ, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, ఆటలు మరియు ప్రోత్సాహం వంటి అంశాలు పిల్లల మానసిక, శారీరక, భావోద్వేగ వికాసంపై ప్రభావం చూపుతాయని వివరించారు.

ముఖ్యంగా బిడ్డ పుట్టిన తర్వాత తొలి రెండు సంవత్సరాలలో మెదడు అభివృద్ధి అత్యంత వేగంగా జరుగుతుందని, ఈ సమయంలో పిల్లలకు సరైన పోషకాహారం, తల్లిపాలు, ప్రేమాభిమానాలు, సానుకూల వాతావరణం కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు. అలాగే చిన్నారుల ఎదుగుదలలో నిర్లక్ష్యం, హింస, భయం, ఒత్తిడి వంటి ప్రతికూల పరిస్థితులు మెదడు అభివృద్ధిపై దుష్ప్రభావం చూపుతాయని సూచించారు. పిల్లలతో సానుకూల సంభాషణ, ఆటలు, కథలు చెప్పడం, ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా వారి అభివృద్ధిని మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు.

అనంతరం ఉద్యోగ స్థలాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, పరిష్కారానికి సంబంధించిన పోష్ చట్టం-2013 యొక్క ముఖ్య నిబంధనలను వివరించారు. మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన, వేధింపుల రహిత ఉద్యోగ వాతావరణం కల్పించడం ప్రతి సంస్థ యొక్క చట్టబద్ధమైన బాధ్యత అని తెలిపారు.

సంస్థలో ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఏర్పాటు చేయడం, మహిళా ఉద్యోగుల ఫిర్యాదులను గోప్యంగా స్వీకరించడం, వేధింపులపై తక్షణ చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన షి బ్యాంక్ పోర్టల్ ద్వారా మహిళలు ఉద్యోగ స్థలాలలో ఎదుర్కొనే లైంగిక వేధింపులపై ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేసుకునే విధానాన్ని వివరించారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ, మహిళలకు లభించే చట్టపరమైన రక్షణ, గోప్యత పరిరక్షణ వంటి అంశాలను ప్రైవేట్ ఉద్యోగులకు వివరించారు. ఈ కార్యక్రమంలో దొడ్ల డైరీ హెచ్ ఆర్ మేనేజర్ సూర్య ప్రకాష్, డి సి పి ఓ నరసింహ, డి హెచ్ డబ్ల్యూ, ఫైనాన్షియల్ లిటరసీ కోఆర్డినేటర్ నాగరాజు, ఉద్యోగులు, కార్మికులు, దొడ్ల డైరీ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలి



**నార్సింగి, మే29 (జనంసాక్షి):** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందేలా చర్యలు చేపడుతున్నామని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మండలంలోని పలు ఎరువుల దుకాణాలను మండల టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు అయిన తహసీల్దార్ గ్రేస్ బాయి, ఎస్.ఐ బీమరి సృజన, మండల వ్యవసాయ అధికారి భరత్ కుమార్ కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల స్టాక్ రిజిస్టర్లు, లైసెన్సులు, నిల్వల వివరాలు పరిశీలించారు. రైతులకు ఎట్టి పరిస్థితుల్లోనూ నకిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు విక్రయించ రాదని తహసీల్దార్ డీలర్ల కు స్పష్టం చేశారు. వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు నాణ్యమైన ఉత్పత్తులు మాత్రమే అందించాలని సూచించారు. నకిలీ విత్తనాలు లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ విత్తనాలు, పురుగుమందులు, ఎరువుల కొనుగోలు, అమ్మకాల వివరాలను తప్పని సరిగా స్టాక్ రిజిస్టర్ల లో నమోదు చేయాలని, ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రైతులను మోసం చేసే వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# ఉక్కపోతలో చెక్కుల పంపిణీ .!



**పాపన్నపేట, మే29 (జనంసాక్షి):** ఉక్కపోతలో చెక్కుల పంపిణీ జరిగింది.!కల్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం సరిపోని గదిలో అధికారులు ఏర్పాటు చేయడంపై ప్రజా ప్రతినిధులకు అబాసు పాలుకు గురి చేసింది.! శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు చేతుల మీదుగా చెక్కులు అందుకోవాలని వచ్చిన లబ్ధిదారులు ఒకరిపై ఒకరు పడే విదంగా ఉండడంతో ప్రజా ప్రతినిధులు ఆరు బయటే నిలబడాల్సి వచ్చింది. సరిపోని గదిలో వంద మందికి పైగా లబ్ధిదారులతో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం ఇబ్బందిగా జరిగింది. చిన్న సమావేశ మందిరంలో భారీ సంఖ్యలో లబ్ధిదారులను కూర్చోబెట్టడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యా నికి గురయ్యారు. ఎమ్మెల్యే పాల్గొన్న ఈ కార్యక్రమంలో కరెంట్ సరఫరా పదేపదే నిలిచిపోయింది. విద్యుత్ లేకపోవడంతో లబ్ధిదారులు,అధికారులు, ప్రజాప్రతినిధులు ఇబ్బందులు పడ్డారు. సరిపడా ఏర్పాట్లు లేకపోవడంతో కొందరు ప్రజాప్రతినిధులు, మహిళలు సమావేశ మందిరం బయటే నిలబడాల్సి వచ్చింది. లబ్ధిదారులకు చెక్కులు అందజేసే కార్యక్రమం కోసం ముందస్తు ప్రణాళిక లేకుండా అధిక సంఖ్యలో ప్రజలను పిలవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కనీసం తాగునీరు,సరిపడ ఫ్యాన్లు,విద్యుత్ బ్యాకప్ వంటి సౌకర్యాలు కూడా లేకపోవ డంతో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.!

# కేతకీ ఆలయ హుండీ లెక్కింపు..



**ఝరాసంగం, మే29 (జనంసాక్షి):** జిల్లాలో పవిత్ర శైవ క్షేత్రమైన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ హుండీని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావ్ పర్యవేక్షణలో శ్రీ నర్సింహా సేవాసమితి,శ్రీ రామా సేవాసమితి సభ్యులు శుక్రవారం లెక్కించారు.67 రోజులకు గాను ఆలయాన్ని దర్శించిన భక్తులు వేసిన కానుకలు లెక్కించగా 31,46,891 రూపాయల హుండీ ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. పాత 2వేయిల నోటు ఒకటి, 5 వందల నోట్లు రెండు, యూఎస్ఎ కరెన్సీ ఒకటి, టాంజానియా కరెన్సీ ఒకటి, దుబాయి కరెన్సీలు హుండీ లెక్కింపులో ప్రత్యక్షమైనాయి. కార్యక్రమంలో ఆలయ ఈఓ శివరుద్రప్ప, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపులకు తనిఖీ చేసిన వ్యవసాయ శాఖ టాస్కోర్స్ అధికారులు



**చేర్యాల, మే29 (జనంసాక్షి):** మండల పరిధి లోని సీడ్ డీలర్ల షాపును వ్యవసాయ శాఖ టాస్కోర్స్ అధికారి మల్లయ్య శుక్రవారం తనిఖీ చేశారు. చేర్యాల పట్టణ పరిధి లోని బాలాజీ ఫర్టిలైజర్, శివ సాయి ఫర్టిలైజర్‌లో షాపును తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా స్టాక్ రికార్డులు, స్టాక్ డిస్ ప్లే, ఫిజికల్ స్టాక్, లేబిలింగ్స్, సీడ్, ఫెరిలైజేస్ వాటిని తనిఖీ చేసి అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వము ప్రభుత్వంచే గుర్తింపబడిన విత్తనాలను మాత్రమే డీలర్లు తీసుకు వచ్చి రైతులకు విక్రహించాలి అలాగే విక్రహించిన ప్రతి విత్తన, పర్టీలైజర్‌పై తప్పకుండా రైతులకు బిల్లు ఇవ్వాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ వ్యవసాయ అధికారి రాధిక, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# చిద్విలాస్ రాఘవకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పరామర్శ



**జడ్చర్ల, మే 29 (జనంసాక్షి):** అనారోగ్యానికి గురైై ప్రస్తుతం కోలుకుంటున్న జడ్చర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వి.కృష్ణ కుమారుడు చిద్విలాస్ రాఘవను స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. పట్టణంలోని కృష్ణ నివాసానికి చేరుకున్న ఆయన చిద్విలాస్ ఆరోగ్య వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాబు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నందున మరికొన్ని నెలల పాటు మరింత జాగ్రత్తగా చూసుకోవాలని, ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న ఇప్ప టీని ప్రజలందరూ అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.రవిశంకర్, అశోక్ యాదవ్, ఎస్సీసెల్ నాయకుడు యాదయ్య, వంశీ దారి, ధృవ, కుమ్మరి రాజు, చైతన్య చౌహన్, అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి విశేష సేవలందించిన పంచాయతీ కార్యదర్శి సంధ్య



**కొల్చారం, మే29 (జనంసాక్షి):** కొల్చారం మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి సంధ్య గ్రామ ప్రజల సమస్యలను తమవిగా భావిస్తూ, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ స్నేహపూర్వకంగా విధులు నిర్వహించి, గ్రామ అభివృద్ధికి విశేష సేవలందించిన పంచాయతీ కార్యదర్శి సంధ్య బదిలీ అవుతున్న సందర్భంగా గ్రామ పెద్దలు శోభ లక్ష్మణ్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత షేకులు ఉపసర్పంచ్ సత్యనారాయణ వర్డ్ మెంబర్లు రామమ్మ, దుర్గయ్య, గ్రామ ప్రజలు నాగేష్ లక్ష్మణ్ పాల్గొని కార్యదర్శి గారి సేవలను కొనియాడుతూ, వారు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# చేర్యాల కో ఆప్షన్ మెంబర్ కు బీఆర్ఎస్ పార్టీ నాయకుల సన్మానం



**చేర్యాల, మే 29 (జనంసాక్షి):** కొమురవెల్లి మండలం లెనిన్ నగర్ గ్రామంలో చేర్యాల కో ఆప్షన్ మెంబర్ గా ఎన్నికైన బిరెడ్డి మేరీలమ్మ ఇన్నారెడ్డి దంపతులు గ్రామాన్ని వచ్చిన సందర్భంగా సర్పంచ్ దాసరి పరశురాములు, ఉపసర్పంచ్ నాగేశ్వరరావు గ్రామ శాఖ అధ్యక్షులు రాకం బాబు, మచ్చేందర్, టిఆర్ఎస్ నాయకులు సన్మానించారు. ఈ సందర్బంగా సర్పంచ్ దాసరి పరశురాములు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుదనడానికి సాక్ష్యం బిరెడ్డి మేరీలమ్మ ఇన్నారెడ్డి దంపతులు. రానున్న రోజుల్లో ఎక్కడ ఎలాంటి అవకాశం ఉన్న ఎంఎల్ఏ పల్లా అందరికీ న్యాయం చేస్తున్నాడని తెలిపారు.

# వైష్ణవి మృతి బాధాకరం

**- మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి**



**జడ్చర్ల, మే 29 (జనంసాక్షి):** ఇటీవల జడ్చర్ల పట్టణంలో ప్రేమోన్మాది చేతిలో దారుణ హత్యకు గురైన ఉన్నత విద్యావంతురాలు వైష్ణవి మృతి అత్యంత బాధాకరమని మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జడ్చర్లలోని వైష్ణవి నివాసానికి వెళ్లిన లక్ష్మారెడ్డి ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. కడుపుకోతతో తీవ్ర దుఃఖంలో ఉన్న వైష్ణవి తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని చెబుతూ వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వైష్ణవి లాంటి ఉన్నత విద్యావంతురాలైన యువతి ఇలా అకాల మరణం చెందడం పట్టణ ప్రజలను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# నర్సాపూర్‌లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు

- శాంతిభద్రతల పరిరక్షణకు అప్రమత్తంగా ఉండాలి
- బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్



**నర్సాపూర్ మే 29 (జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన కూడళ్లు, ఈద్గాలు, మసీదులు, రద్దీ ప్రాంతాలు, సున్నిత ప్రాంతాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇటీవల జరిగిన బక్రీద్ పండుగ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పికెటింగ్ పాయింట్లు, చెక్‌పోస్టులు, రాత్రి గస్తీ బృందాలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి చిన్న సమాచారాన్ని కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి సామరస్య వాతావరణాన్ని కాపాడాలని కోరారు. ప్రజల భద్రతే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అదనపు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంట డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐ జాన్ రెడ్డి, ఎస్ఐ రంజిత్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ఒక ప్యాకేజీ స్టార్

- ప్రొఫెసర్ నాగేశ్వరరావు జోలికొస్తే ఊరుకునేది లేదు
- పవన్ కళ్యాణ్‌పై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు



**జడ్చర్ల, మే 29 (జనంసాక్షి):** రాజకీయ విశ్లేషకులు, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర రావు గురించి మాట్లాడే కనీస అర్హత జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు లేదని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి జడ్చర్లలో మీడియాతో మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడు, మేధావి అయిన నాగేశ్వరరావు గోటికి కూడా పవన్ కళ్యాణ్ సరిపోరని విమర్శించారు. పవన్ కళ్యాణ్ కేవలం ఒక ప్యాకేజీ స్టార్ అని, చంద్రబాబు నాయుడు ప్యాకేజీ ఇచ్చారు కాబట్టే ఆయనతో నడుస్తున్నారని, ఇప్పుడు కేంద్ర మంత్రి అమిత్ షాతో కూడా ప్యాకేజీ కోసమే మాట్లాడుకుంటున్నారేమోనని ఆరోపించారు. ప్రొఫెసర్ నాగేశ్వరరావును అరెస్ట్ చేయాలని చూస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. "నాగేశ్వరరావుని అరెస్ట్ చేసే ముందు ఆయన ఇంటి ముందు నేను నిలబడతా. దమ్ము ఉంటే ఆయన కంటే ముందు నన్ను అరెస్ట్ చేయాలి" అని అనిరుధ్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణ బిడ్డలను ముట్టుకోవాలని ఆంధ్రా నుంచి ఇక్కడికి వస్తే, మళ్లీ 'గో బ్యాక్ ఆంధ్రా' ఉద్యమాన్ని మొదలుపెడతామని, అప్పుడు పవన్ కళ్యాణ్ ఇక్కడ తిరగలేరని స్పష్టం చేశారు. అమరావతి రాజధాని నిర్మాణంపై వ్యాఖ్యానిస్తూ, అందరూ తెలంగాణలోనే ఉంటున్నప్పుడు అన్ని వేల కోట్లు పెట్టి అక్కడెందుకు కట్టుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. ఆంధ్రా రాజధాని కోసం తెలంగాణలోని జడ్చర్ల పరిధిలో 5వేల ఎకరాల భూమిని 99 ఏళ్ల లీజుకు ఇస్తాం. ఇక్కడి నుంచే హైదరాబాద్ తరహాలో ఆంధ్రాను పాలించుకోవచ్చు అని వ్యాఖ్యానించారు. ప్యాకేజీల కోసమే పవన్ కళ్యాణ్ రాజకీయం చేస్తున్నారని మండిపడుతూ.. రేపు ఒకవేళ వైఎస్ జగన్ ఎక్కువ ప్యాకేజీ ఇస్తే, పవన్ ఆయన వైపు వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ వాసులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తేల్చి చెప్పారు.

# అంబులెన్స్‌ను ప్రారంభించిన కలెక్టర్



**నారాయణపేట మే 29(జనంసాక్షి):** కోటక్ మహీంద్రా బ్యాంక్ సీ ఎస్ ఆర్ కార్యక్రమం కింద ఇచ్చిన కొత్త అంబులెన్స్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక కలెక్టరేట్ ఆవ రణలో శుక్రవారం ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో కోటక్ బ్యాంకు రీజినల్ హెడ్ శ్యామల ఘంటసాల, సర్కి ల్ మేనేజర్ చందన్ ఫిలిప్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ సత్య ప్రసాద్ , బ్రాంచ్ మేనే జర్ రాఘవేంద్ర గౌడ్ పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, మే 29 (జనంసాక్షి):** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి తెలిపారు. ఎస్ఐఆర్-2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పై శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుధర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,అదనపు కలెక్టర్ నగేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛమైన ఓటరు జాబితాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది అని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ, సేకరణ చేపడుతుండగా, ఓటర్లు కూడా ఎలక్షన్ కమిషన్ ఇంటిగ్రేటెడ్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకునే సౌకర్యం కల్పించామని పేర్కొన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఎల క్షన్ సూపరింటెంట్ గఫార్ ,తహశీల్దార్లు, ఆర్ ఐలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# మనోహరాబాద్‌లో ఘనంగా మహిళ వారోత్సవాలు

- మహిళా నారిమణులకు ప్రభుత్వం పెద్దపీట
- మహిళ సాధికారతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం
- డ్వాక్రా గ్రూపులకు ప్రభుత్వం ఆర్థికంగా అండ దండ
- ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఆర్డిఓ శ్రీనివాస రావు ఏపిఎం సత్యనారాయణ
- ఎస్ఈఆర్పితో మహిళలకు ఉపాధి కల్పన






**మనోహరాబాద్ మే30 (జనంసాక్షి):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం రోజున ఘనంగా మహిళ వారోత్సవాలు జరిగాయి ఈ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మహిళలకు రుణ సదుపాయంతో ఉపాధి అవకాశాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, డిఆర్‌డిఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపులకు ప్రభుత్వం పెద్దఎత్తున బ్యాంకుల సహకారంతో ఆర్థికంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనే ముఖ్య ఉద్దేశంతో వారోత్సవాల భాగంగా మహిళా సాధికారతే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా ఎల్లవేళలా సహాయ సహకార అందిస్తూ ఉంటుంది. ఎస్ఈ ఆర్పి డైరెక్టర్ లైవ్ స్టాక్ డైరెక్టర్ రాజేశ్వర్ పాల్గొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో కోడి పిల్లల పంపిణీ చేయడం జరిగింది. 35 యూనిట్స్ 700 కోడి పిల్లలు గ్రౌండింగ్ చేయడము జరిగింది. 39 గ్రూపుల గాను మూడు కోట్ల 38 లక్షల రూపాయలు బ్యాంకు మేనేజర్లను సాంక్షన్ చేయడం జరిగింది స్వయం ఉపాధి గ్రామీణ పథకం ద్వారా మహిళలకు ప్రభుత్వం చేయూత నిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా బ్యాంకు టీజీపీ బ్యాంక్ మేనేజరు మనోహరాబాద్ అనుపమ మేడం టీజీబీ కళాకారులు బ్రాంచ్ మేనేజర్ ప్రమీల,డిసిసిబి ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ అదేవిధంగా సిబ్బంది సీసీలు కిషన్ , మమత శోభ మరియు ఏపీఎం సత్యనారాయణ పాల్గొనడం జరిగింది.

# ప్రజల సహకారంతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం : టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట మే 29 (జనంసాక్షి):** ప్రజల సహకారంతోనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యమని నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణ పేట జిల్లా వ్యాప్తంగా మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని నారాయణపేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా నారాయ ణపేట జిల్లా కేంద్రంలో ఈగల్ ఫోర్స్ టీంతో కలిసి ప్రత్యేక శిక్షణ పొందిన నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలం "విక్కి"సహాయంతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. బస్ స్టాండ్ పరిసర ప్రాంతాలు, పాన్ షాపులు, రెస్టారెంట్లు, అనుమానాస్పద ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టామని తెలిపారు. మత్తు పదార్థాల రవాణా,నిల్వ, విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారని ఎస్ఐ పేర్కొన్నారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు సమాజాన్ని నాశనం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను వినియోగిస్తున్నా, విక్రయిస్తున్నా, రవాణా చేస్తున్నా వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా డయల్-100కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపా రు.ఈ తనిఖీల్లో నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పీసీ పరమేశ్, ఈగల్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలుకు చర్యలు : కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట జిల్లా బ్యూరో మే 29 (జనంసాక్షి):** వర్షానికి తడిసిన మొలకెత్తిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక తెలిపారు. జిల్లాలోని ఆయా ప్రాంతాలలో వర్షాలు కురియుగా తడిసిన వరి ధాన్యం వివరాలను జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. దామరగిద్ద మండలం గత్ప గ్రామంలో లారీలు రాక పొలాల్లోనే నిలిచిపోయిన వరి ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి వాటిని ఖరీదు చేయనున్నట్లు తెలిపారు. ఇంకా పొలాలలోనే తడిసిన ధాన్యాన్ని కూడా తీసుకుం టున్నట్లు కలెక్టర్ తెలిపారు. నారాయణపేట జిల్లాలో శుక్రవారం వరకు 17986 రైతుల నుండి 1355 11.980 మెట్రిక్ టన్నుల వరి ధాన్యమును కొనుగోలు చేయడం జరిగినది దీని విలువ 323.73 కోట్ల రూపా యలు దీనిలో ఈరోజు 162 01 వరకు మంది రైతులకు 273.54 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగినది ( 84.50 శాతం) అలాగే మిగతా అమౌంట్ కూడా 48 గంటల్లో రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుంది. అలాగే మన జిల్లాలో ఇప్పటివరకు 98శాతం ధాన్యం కొనుగోలు పూర్తి అవడం జరిగింది మిగిలిన ధాన్యాన్ని కూడా రెండు రోజుల్లో కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తామనితెలిపారు.